# పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి



మిగతా 2లో

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 30 మనంన్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలోసోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించంగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ


# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 31 - మార్చి - 2026 : పేజీలు 8


# నారాయణపురంపైనే ఆశ




ప్రమోషన్ వచ్చినా అనంతపురం రూరల్ మండలం నారాయణపురం పంచాయితీని వదిలిపెట్టి వెళ్లడానికి ఆ డిప్యూటీ ఎంపీడీవోకు మనసు ఒప్పడం లేదు. ఇక్కడ పని చేసేటప్పుడు నాయుకులకు ఒక స్థలానికి సంబంధించి తప్పుడు సమాచారం ఇవ్వడంతో కూటమి నేతల్లో విభేదాలు తార స్థాయికి చేరాయి. అయినప్పటికీ డిప్యూటీ ఎంపీడీవో గా ప్రమోషన్ పై వెళ్లిన అదే వ్యక్తిని తిరిగి నారాయణపురం పంచాయితీ కార్యదర్శిగా రప్పించడానికి స్థానిక ప్రజా ప్రతినిధి సైతం మొగ్గుచూపడం గమనార్హం.

- గతంలో ఇక్కడ పని చేసి పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీవోగా బదిలీ
- తిరిగి ఇదే పంచాయతీకి కార్యదర్శిగా రావడానికి పావులు
- ఒక ఖాళీ స్థలం తప్పుడు సమాచారం ఇచ్చి కీలక కూటమినేతల మధ్య చిచ్చు
- అయినా అదే వ్యక్తి కార్యదర్శిగా రావడానికి ప్రజా ప్రతినిధి సుముఖత

**అనంతపురం మార్చి 30 మనం న్యూస్ :** మొన్నటి వరకుఅనంతపురంరూరల్ మండలం నారాయణపురం పంచాయతీ కార్యదర్శిగా పని చేసి డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతి పొంది గెజిటెడ్ ర్యాంకులో ఉన్న అధికారి తిరిగి నారాయణపురం పంచాయతీ కార్యదర్శిగా రావడానికి ప్రయత్నం చేయడం పంచాయతీలో ఆయన మేత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. భవనాల అనుమతులకు అందినంత గుంజినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ అధికారి తిరిగి నారాయణపురం పంచాయతీకిరావడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సీనియర్ గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిని నియమించాల్సి ఉండగా, జిల్లా పంచాయతీఅధికారి సైతంఅవేవీ పట్టించుకోకుండా ముడుపులు ఇచ్చిన వాళ్లకు పెద్దపీట వేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నారాయణపురం పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ డిప్యూటీ ఎంపీడీవో పదోన్నతిపై బదిలీ అయిన అధికారినారాయణపురం పంచాయతీలోనే కొనసాగడానికి స్థానిక ప్రజాప్రతినిధి అండ కోసం ప్రయత్నించి అభాసు పాలైనట్లు నగరంలో చర్చ జరుగుతోంది. ప్రజా ప్రతినిధి మెప్పు కోసం 40 సెంట్లు స్థల విషయంలో స్థానిక ప్రజాప్రతినిధికి పంచాయతీ మిగులు స్థలమని తప్పుడు సమాచారం ఇచ్చి, అధికార కూటమి నేతల్లో ఆ కార్యదర్శి చిచ్చు పెట్టినట్లు నగరంలో చర్చ జరుగుతోంది. నాయకుడి మెప్పు పొందేందుకు

# సర్వే నంబర్ 41లో ఇవేమీ పనులు షేక్షావలి...!




- సీఐ అండదండతో బరితెగింపు వ్యవహారం
- తప్పుడు పనుల్లో సిద్ధహస్తుడిగా గుర్తింపు
- సొంత కుటుంబ సభ్యులనే ఆస్తికోసం ఇబ్బందులకు గురి
- ఇది ఓ నిరుపేద కుటుంబ ఆక్రందన
- న్యాయం కోసం అధికారుల చుట్టూ నిత్య ప్రదర్శనలు

అతను వయసులో చిన్నవాడే, కానీ అతను చేసే పనులకు వయస్సుకు పొంతన లేదు. ఎందుకంటే అతను చేస్తున్న పనులు అలాంటివి మరి. సొంత కుటుంబ సభ్యులనే ఆస్తికోసం అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నా మహాప్రభుభుడు ఇతను. స్థానికంగా ఉన్న ఓ సిఐ తన చేతిలో మనిషి అని చెప్పుకుంటూ కొన్ని చేయకూడని పనులు చేస్తున్నాడట. ఇతని వక్రబుద్ధి తప్పుడు పనుల కారణంగా సొంతం అతని మేనత్త ఎక్కని పోలీస్ స్టేషన్ మెట్లు లేవు కనబడిన ప్రతి అధికారిని మాకు న్యాయం చేయండి సార్ అని పలుమార్లు గ్రీవెన్స్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే పోలీసులతో ఆయనకున్న సత్సంబంధాలు కారణంగా ఎందరో బాధితులకు అన్యాయమే జరుగుతోంది.

**నార్పల, మార్చి 30 మనంన్యూస్ :** ఆయా సంబంధించిన అధికారులు బాధితులకు న్యాయం చేయకపోగా పదే పదే స్టేషన్లకు పిలిపించి రూ.లక్షల్లో డబ్బులు ముట్ట చెప్పాలని డిమాండ్ చేస్తున్నారట. కనీసం ఎవరిది తప్పు ఎవరిది ఒప్పు ఏ వైపు న్యాయం ఉంది అన్నది కూడా ఆలోచించకుండా ఆ సంబంధిత స్టేషన్ అధికారులు సెటిల్మెంట్ లక్ష్యంగా ముందుకు పోతున్నారని సమాచారం.రికార్డుమూలంగా ఆధారాలతోఎంత మంది జిల్లా అధికారుల చుట్టూన్యాయంకోసం తిరిగిన స్థానికంగా విలపించింది. అయితే చట్టం ప్రకారం వ్యవహరించాల్సిన పోలీసులు మోసానికి అండగా నిలబడడం ప్రజల్లో విస్మయం కలిగిస్తోంది. ఆ వివరాలకు స్థానికం అవతలి వ్యక్తికి ఉన్న పోలీసు బలంతో అవేవీ పని చేయ కుండా పోతున్నాయనిఆమహిళతీవ్రంగా రోదిస్తూ మనం యాజ మాన్యానికి సమస్యను సవివరంగా కన్నీరు మున్నీరుగా

మిగతా 2లో



# సిబిఎన్ ఓ బ్రాండ్




- మరో 20ఏళ్లలో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తాం
- వయస్సుకు తగ్గట్టుగా మాజీ ఎమ్మెల్యే అనంత వ్యవహరించాలి
- ఇటుక కూడా కదిలించకుండా రాజధానిని చట్టబద్ధత చేస్తాం
- మూడుముక్కల రాజధాని రాజకీయం మీకే సొంతం
- అమరావతిపై వైసీపీ విమర్శలకు అర్బన్ ఎమ్మెల్యే ప్రసాదూ స్ట్రాంగ్ కౌంటర్

**అనంతపురం, మార్చి 30 మనంన్యూస్ :** వైసిపి నేతలరా మీ మూడు ముక్కల రాజధాని రాజకీయం మానుకోండి. సిబిఎన్ ఓ బ్రాండ్. మరో 20 ఏళ్ల తిరుగులేని రాజకీయాలతో దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్తామని, అమరావతి ఒకే రాజధాని నినాదంతో పూర్తి చట్టబద్ధత చేస్తున్నామని ఇకపై ఇటుక కూడా కదిలించలేరని , అనంతలో మాజీఎమ్మెల్యేఅనంత వెంకట్రామిరెడ్డి వయస్సుకు తగ్గట్టుగా వ్యవహరిస్తే బాగుంటుందని, అమరావతిపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ప్రసాద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లు మీ పిచ్చి తుగ్లక్ పాలన నచ్చకనే జనం

మిగతా 2లో

# నారాయణపురంపైనే ఆశ

ప్రయత్నించిన ఆ కార్యదర్శికి పరాభవం ఎదురైనట్లు నారాయణపురం పంచాయతీతోపాటు అనంతపురం నగరంలో ప్రచారం ఉంది. ఈ కార్యదర్శి కారణంగానే కూటమి కీలక నేతల్లో విభేదాలు తారస్థాయికికూడాచేరినట్లు ఆరోపణలు వస్తు న్నాయి. ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధి కూడా ప్రస్తుతం డిప్యూటీఎంపీడీవో హోదాల్లో ఉన్న ఆ ఉద్యోగిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.అయితే ఆడిప్యూటీఎంపీడీవో తిరిగి నారాయణపురం పంచాయతీ కార్యదర్శి గా రావడానికి అదే ప్రజా ప్రతినిధి కూడా అంగీకరించినట్లు చర్చ జరుగుతుండడం గమనార్హం. డిప్యూటీ ఎంపీడీవో పూర్తి వివరాలను మరొక కథనంలో పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తాం.

# కేతిరెడ్డిని కలిసిన పురం వైసీపీ నేతలు



**చిలమత్తూరు, మార్చి 30, మనంన్యూస్** : శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ రజక విభాగంజిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన సీ.రమేష్ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని సోమవారం కలిశారు. ధర్మవరంలోని తన పార్టీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన హిందూపురం వైఎస్సార్ సీపీ నేతలను కేతిరెడ్డిఅభినందించారు. మళ్ళీఅధికారంలోకివచ్చేవిధంగా పార్టీ కార్యక్రమాలను విస్తృతంగానిర్వహించాలని నేతలకు కేతిరెడ్డిసూచించారు. కలిసిన వారిలోహిందూపురంనియోజకవర్గం బీసీసెల్అధ్యక్షుడురామాంజనేయులు, 8వ వార్డుఅశ్వర్థనారాయణ,నాగేంద్ర,స్థానికులుసి.గంగాధర్ఆర్.కుమార్ ఉన్నారు.

# సజావుగా అమరాపురం వారపు సంత దినసరి సంత బస్ స్టాండ్ సంతల బహిరంగ వేలం పాట

### – పంచాయతీ కార్యదర్శి యోగానంద

**అమరాపురం,మార్చి 30,మనం న్యూస్**: మండల కేంద్రమైన అమరాపురం మేజర్ గ్రామపంచాయతీపరిధిలోని అమరాపురం పట్టణంనకు సంబందించిన వారపు సంత,దినసరి సంత,బస్ స్టాండ్ ల బహిరంగ వేలం పాట సజావుగా జరిగిందని పంచాయతీ కార్యదర్శి పి.యోగానంద తెలిపారు. పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో సోమవారం డెప్యూటీ ఎంపీడీఓ ఎంఎల్ ఎన్ ప్రసాద్ సమక్షంలో వేలం పాట నిర్వహించగా రూ 3లక్షలుకు వారపు సంత,రూ 1.20 లక్షకు దినసరి సంత హక్కు అనుభవంను చిత్రశేఖర్యాదవ్ దక్కించుకొగా,రూ1.30లక్షకు బస్ స్టాండ్ హక్కు అనుభవంను టిఆర్మంజునాథ్ దక్కించుకున్నారని అయన వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎఎస్ఐ రామాంజి నేయులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సిబిఎన్ ఓ బ్రాండ్

మిమ్మల్నిఇంటికి పరిమితం చేసిన విషయం మర్చిపోయారా అంటూ చురకలు అంటించారు. తమ ప్రియతమ నేత చంద్రబాబు నాయకత్వంలో గ్రామస్థాయి నుండి అభివృద్ధి జరిగిందని, ప్రతి గ్రామం నుండి పదిమందికీ పైగా సాఫ్ట్వేర్లు విదేశాలకు వెళ్తున్నారని, అమరావతి రాజధాని కోసం రైతన్నల స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు అన్న విషయం కూడా గుర్తుంచుకోవాలని తెలియజేశారు

**అనంత వయస్సుకు తగ్గట్టుగా వ్యవహరించాలి**

తనకు 40ఏళ్లు రాజకీయ అనుభవం ఉందని, 4సార్లు ఎంపీ, ఒకసారి ఎమ్మెల్యేగా ప్రజల కోసం పనిచేశానని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే అనంత వయస్సుకు తగ్గట్టుగా వ్యవహరిస్తే బాగుంటుందని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా విభజిస్తే బస్సులో నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన ప్రారంభించారన్నారు. ఆరోజు అమరావతికి జగన్ తో పాటు మీరు మద్దతు తెలుపలేదా, ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాజధానిని మూడు ముక్కలాట ఆడారు మీరు. అమరావతి రాజధానిపై పూటకో మాట మాట్లాడుతూ పిచ్చి తుగ్లక్ పాలన చేయడం నీతోనే సాధ్యమన్నారు. మళ్లీ జగన్ లాంటి వాళ్లు వస్తే అమరావతికి ఏమీ కాకకూడదనే చట్టబద్ధత చేస్తున్నామని, మళ్లీ అధికారంలోకి వస్తామని కలలో కూడా ఊహించుకోవద్దు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఎప్పటికీ రాలేదని,మరో 25ఏళ్లు కూటమి అధికారంలోనే ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉనికి కోసమే అనంత వెంకట్రామిరెడ్డి కూడా బురదచల్లాలని చూస్తున్నారని, అమరావతికి చట్టబద్ధత చేసిన తర్వాత రైతులకు మరింత భరోసా వచ్చిందన్నారు. చంద్రబాబు అంటే ఒక బ్రాండ్.. అందుకే లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని, మీ పేరు చెబితే విధ్వంసం, వినాశనం, అవినీతే ముందుగా గుర్తొస్తాయని, అందుకే మీ పాలనకు ప్రజలు మిమ్మల్ని 11సీట్లకు పరిమితం చేశారని ఘాటుగా విమర్శించారు.అమరావతిలో హైకోర్టు, జడ్జి, ఎమ్మెల్యే, మంత్రుల క్వార్టర్స్ పూర్తవుతున్నాయని, వచ్చే 20ఏళ్లలో ప్రపంచంలోనే నెంబర్ –1 గా మారుస్తారన్నారు. అమరావతిలో ఏం అవినీతి జరిగిందో చూపించండని, ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి దాని గురించి మాట్లాడండని, అధికారపక్షంలో ఉన్నప్పుడు హంద్రీనీవా గురించి మాట్లాడావా మీ ముఖ్యమంత్రి పాలన వలన కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. రాయలసీమకు హార్టీకల్చర్ హబ్ గా మారుస్తున్నారు.30వేల కోట్ల బడ్జెట్ లో కేటాయించారు.. కానీ మీరేం చేశారని,

మీ హయాంలో జిల్లాకు ఒక్క పరిశ్రమ వచ్చిందని చూపించండని, మా హయాంలోనే కియా వచ్చింది.. 50వేల ఉద్యోగాలు కల్పించామని తాము గొప్పగా చెప్పుకుంటున్నామన్నారు. వైసీపీ హయాంలో మీ ఎంపీ బెదిరిస్తే కియా అనుబంధ పరిశ్రమలు వెళ్లిపోయాయని, మీలాంటి సీనియర్లు సలహాలు ఇవ్వాలి..ఇలా విషం చిమ్మకూడదని ఇప్పటికైనా అభివృద్ధికి సహకరించండి.. ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి అంటూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి చురకలు అంటించారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అర్జీలను స్వీకరించారు.జాయింట్ కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లాఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, పద్మావతి, ఆయాశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 461 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలనుపరిష్కరించాలని,గ్రీవెన్స్ పై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వంఉండరాదన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ అధికారి రవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిసిఓ అరుణకుమారి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిటిసి వీర్రాజు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, వయోజన విద్య ఉపసంచాలకులు వెంకటేశ్వర్లు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, ఎల్డియం నరేష్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లురియాజుద్దీన్,వసంతలత, యుగేశ్వరి దేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 41లో ఇవేమీ పనులు షేక్షావలి...!

ఓసారి బాధితుల మేరకు పరిశీలిస్తే... నార్పల మండల కేంద్రానికి చెందిన ఓ కుటుంబం తమ హక్కుల కోసం కోర్టుల చుట్టూ, పోలీస్ అధికారుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంది.. ఎంతమంది అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం మాత్రం శూన్యమట. స్వార్థానికి నిలువెత్తు స్వార్థం మోసంతో కొడుకు అమ్మతో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, అదే ఆస్తిని ఇతరులు ఇద్దరికీ అక్రమ విక్రయ అగ్రిమెంట్లు రాసిచ్చి సొమ్ము చేసుకుని మోసానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ షేక్షావలి. అధికార యంత్రాంగానికి ఆయనకున్న రాజకీయ అధికార బలంతో తెలివితేటలతో వక్రమార్గం పట్టించి.. తాను ఓ సిఐ శిష్యులమని చెప్పుకుంటూ.. ఓ కుటుంబం మొత్తాన్ని వేధింపులకుగురి చేస్తున్న ఉదాంతం ఇది.. నార్పల మండల కేంద్రానికి చెందిన ఖాసిం, దాదా, వీరి తోడబుట్టిన ఆడబిడ్డలు తమ హక్కుల కోసం కోర్టుల చుట్టూ, పోలీసుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది.. వాస్తవాలు తెలుసుకొని చట్టప్రకారం నడుచుకోవాల్సిన పోలీసులు మోసానికి అండగా నిలుస్తున్న ఉదంతంగా పలువురు చర్చనీయాంశంగా మారింది ఈ అంశం.

ఆ వివరాలు మరింత లోతుగా...నార్పల మండలం బొందల వాడ రెవెన్యూ గ్రామ పొలంలో సర్వేనెంబర్ 41లో గల ఈ భూమిని కుటుంబ కలహాలతో, ఓ వ్యక్తి తన హస్తగతం చేసుకోవాలనే ప్రయత్నం చేస్తున్న విషయం స్థానికంగా ఉన్న అందరికీ తెలిసిందే. అతనిలో ఉన్న బంధు ప్రేమను, మానవత్వాన్ని విస్మరింపజేసి కేవలం భూకాంక్షతో బంధువులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్న వైన మిది. . సర్ది చెప్పి కుటుంబంలో కలహాలు రేగకుండా చర్యలు తీసుకోవాల్సిన ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈ కలహాలకు మరింత ఆజ్యం పోస్తున్నట్టు సమాచారం.భూ వివాదాల్లో పోలీసుల అత్యుత్సాహంలి నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాలలో కొన్ని పోలీస్ స్టేషన్లో భూ పంచాయతీలకునిలయాలుగామారాయని విమర్శలువెలువెత్తుతున్నాయి. కుటుంబం, భార్య భర్తల పంచాయతీలు,భూతగాదాల్లో అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారని, జిల్లా పోలీసు యంత్రాంగం స్థానిక యంత్రాంగంపై దృష్టి పెట్టాలని మండల వాసులు కోరుచున్నారు.



# బంగారు కుటుంబం' సాకారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి మార్చి 30 మనం న్యూస్:** పుట్టపర్తి లోని సాయి ఆరామం నందుజిల్లాలోని నిరుపేద కుటుంబాల సమగ్ర అభ్యున్నతే ధ్యేయంగా ప్రతి ఇంటిని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఆశయమని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ప్రసాద్ పేర్కొన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన పి4 మార్గదర్శకుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గౌరవ అతిథులుగా విచ్చేశారు. సమాజంలో అట్టడుగున ఉన్న వారికి ఆర్థిక, సామాజిక చేయూతనివ్వడమే ఈ కార్యక్రమ ఉద్దేశం. విద్యార్థులకు ల్యాప్టాప్లు, సైకిళ్లు, కంప్యూటర్లు, పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు, డైనింగ్ హాళ్లు నిర్మించిన దాతలను, నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన సుమారు 16 మంది సేవా మూర్తులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. సంస్కృతి సేవ సమితి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ ఏ 1 స్టీల్ ప్లాంట్ పాఠశాలలకు కంప్యూటర్ల అందజేత ఎం.ఎస్. రఘురామ్ ( ఆమడగూరు) మండలంలోని పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు షామీర్విద్యార్థులకు పాఠశాల స్టేషనరీ పంపిణీ.తంగేళ్ల శ్రీనివాస్ అగ్రహారం పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం లక్ష్మీనారాయణ బంగారు కుటుంబాలకు ఆర్థిక సహాయం మరియు నెలవారీ నిత్యావసర సరుకుల పంపిణీ నాగేంద్ర బంగారు కుటుంబాలకు నెలవారీ నిత్యావసర సరుకుల పంపిణీ వెంకటరాముని ఎనుములపల్లి పాఠశాల అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయంకృష్ణ కిరణ్ బిసి వెల్ఫేర్ హాస్టల్ బాలికల కోసం వాటర్ బాయిలర్ అందజేత వాడిరు నటరాజ్ ఆక్యుప్రెజర్ వైద్య విధానంలో ఉచిత సేవలు మరియు శిక్షణ కార్యక్రమాలు శనివారప్ప 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్ల పంపిణీశివయ్య ఓబుళదేవరచెరువు మండలంలోని పాఠ శాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు సామకోటి ఆదినారాయణమహిళల స్వయం ఉపాధి కోసం ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు,లక్ష్మీనారాయణ (సందీప్ థియేటర్) హాస్టల్ విద్యార్థులకు పరుపుల పంపిణీ, బి. కిషోర్, డిఎస్డిఓ కలెక్టర్,పుట్టపర్తి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పాఠశాల విద్యా ర్థులకు క్రీడా సామగ్రి పంపిణీఈసందర్భంగామార్గదర్శకులను అతిథులు ఘనంగాసన్మానించారు.జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతి నిధులు, స్వచ్ఛంద సంస్థల ఉమ్మడి కృషితోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వక్తలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓసువర్ణ , సిపిఓ విజయ్ కుమార్ ,జిల్లా అధికారులు, మార్గదర్శకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు





# అన్నపూర్ణమ్మ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పరుగులు పెడుతున్న సోమందేపల్లి మండల అభివృద్ధి



## 21 నెలల కాలంలో 40 కోట్ల అభివృద్ధి పనులు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న మండల ప్రజలు

**సోమందేపల్లి టౌన్ మార్చి 30 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి మారుపేరుగా పెనుగొండ నియోజకవర్గాన్ని మంత్రి సవిత తీర్చిదిద్దుతున్నారు. 21 నెలల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా 200కు పైగా కోట్ల అభివృద్ధి పనులు మంత్రి సవిత చేపట్టారు. అందులో భాగంగా పెనుగొండలోనే సోమందేపల్లి మండలం వివిధ అభివృద్ధి పనుల్లో సుమారు 40 కోట్ల రూపాయలు జరుగుతూ ఉండడం విశేషం. మండలంపై మంత్రికి మక్కువ ఎక్కువ. 2024 ఎన్నికలలో నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీ కల్పించిన మండల ప్రజల రుణాన్ని తీర్చుకోవడానికి మంత్రి సవిత నిరంతరం తప్పిస్తుంటారు. అందులో భాగంగానే ఇప్పటికే సోమందేపల్లి మండల అభివృద్ధికి సుమారు 40 కోట్ల రూపాయలు వెచ్చించి పనులు చేపట్టారు. అందులో భాగంగా దాదాపు 13 కోట్ల రూపాయలకు పైగా వివిధ గ్రామాలలో తారు రోడ్డు నిర్మాణాలు చేపట్టి పూర్తి చేస్తున్నారు. అందులో భాగంగా నల్ల గుండ్రాయి పల్లి నుండి బొప్పరపల్లి తండా వరకు రూ 3 కోట్ల రూపాయల తారు రోడ్డు పనులు పూర్తయ్యాయి. అదేవిధంగా ఎన్ హెచ్ 44 నుండి వెల్కమ్ వెలగమాకులపల్లి గ్రామానికి సుమారు 1.48 కోట్ల.రూపాయల తారు రోడ్డు పనులు పూర్తయ్యాయి. అదేవిధంగా మండల పరిధిలోని రేణుక నగర్ రోడ్డు నిర్మాణ పనులు 55 లక్షలతో మరో రెండు రోజుల్లో పూర్తికా ను న్నాయి. వచ్చే శుక్రవారం నాటికి జూలకుంట రోడ్డు దాదాపు 1.43 కోటి రూపాయల పనులు పూర్తి కానున్నాయి. గుడిపల్లి వయా తొంగోడు ఏడు కిలోమీటర్ల తారు రోడ్డు 2.50 కోట్లతో ఇప్పటికే పూర్తి కావడం జరిగింది. ఈ పనులు అన్నింటిని కాంట్రాక్టర్ ధనుంజయ నాయుడు దగ్గరుండి ఎక్కడ నాణ్యతకు రాజీ పడకుండా అద్భుతమైన రీతిలో రోడ్డు నిర్మాణాలు చేపట్టి ప్రజల మన్నన పొందుతున్నారు.ఈ విధంగా చెప్పుకుంటూ పోతే మరికొన్ని రోడ్ల నిర్మాణాలు నిర్మాణాలను పూర్తి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. స్వతంత్రం సిద్ధించిన తర్వాత 60,70 ఏళ్లుగా గ్రామాలకు రోడ్డు నిర్మాణాలు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదే తరహాలో మండల వ్యాప్తంగా ఇప్పటికే మూడు కోట్ల రూపాయలతో 8 ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించి ప్రజలకు నీటి సరఫరా సక్రమంగా



అందిస్తున్నారు. పూర్తయిన ఓవర్ హెడ్ ట్యాంకులలో నడింపల్లి వెలగమాకులపల్లి మాగే చెరువు చల్లపల్లి ఈదుల బాలాపురం, సోమందేపల్లి లో రెండు పూర్తిగా వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం రూ3.32 కోట్లతో మరో 9 ఓవర్ ట్యాంకులు మండలానికి మంజూరై వివిధ గ్రామాలలో నిర్మాణాలు చేపడుతున్నారు. అందులో నాగిని చెరువు బుసయ్య గారి పల్లి తుంగోడు వెలుదడకల పత్తికొండపల్లి రంగేపల్లి బ్రాహ్మణపల్లి బ్రహ్మసముద్రం ఆనందపురం తదితర గ్రామాలలో ఇప్పటికే యాక్షన్ ప్రారంభమై నిర్మాణాలకు శ్రీకారంచుడుతున్నారు.అంతేకాకుండామండల వ్యాప్తంగా దాదాపు 7 కోట్లకు పైగా సిమెంట్ రోడ్డు నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి. అంతేకాకుండా కేజీబీవీ జూనియర్ కళాశాల నిర్మాణానికి పాపిరెడ్డిపల్లి వద్ద1.60 కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణానికి అదేవిధంగా కేజీబీవీ హాస్టల్ టైప్ ఫోర్ నిర్మాణం కి రూ. 40 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. అంతేకాకుండా సోమందేపల్లిలో ప్రాథమిక చికిత్స కేంద్ర హాస్పిటల్ అదనపు బిల్డింగ్ నిర్మాణానికి రూ 50 లక్షలు కేటాయించి పూర్తి చేయడం జరిగింది. దాదాపు అభివృద్ధి పనులలో కాంట్రాక్టర్ ధనుంజయ నాయుడు పాత్ర కీలకం. అంతేకాకుండా సోమందేపల్లి మండల కేంద్రంలో కొత్తపల్లి క్రాస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు సెంట్రల్ లైట్ల ఏర్పాటుకు పెద్ద ఎత్తున నిధులు చేకూర్చి పూర్తి చేయడానికి నడుం బిగించారు. అదేవిధంగా మండలంలో పలు



విభాగాలలో టాయిలెట్స్ నిర్మాణానికి రూ.40 లక్షలతో పూర్తి చేయడం జరిగింది. అంతేకాకుండా హైస్కూల్ ప్రాంగణంలో ఆడిటోరియం1.20 కోట్లతో ఏర్పాటు చేయడం జరిగి విద్యార్థులకు వినియోగం లోకి తీసుకురావడం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తునఅభివృద్ధిపనులుపెనుగొండనియోజకవర్గ వ్యాప్తంగా,ముఖ్యంగాసోమందేపల్లిమండలంలో జరగడం మంత్రి సవితమ్మకు మండలంపైన ఉన్న మక్కువ కు నిదర్శనంగా మండల ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అదే సమయంలో మండల అభివృద్ధికి పాటుపడుతున్న మండలకూటమినాయకులురాష్ట్ర ఉప్పరసగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, సోమందేపల్లి పట్టణ ఫైర్ బ్రాండ్ హిందూపురం పార్లమెంటు కార్యవర్గ సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, మాజీ కన్వీనరసిద్ధి లింగప్ప, నాయకులు భాను కీర్తి, కురుబరామకృష్ణ, చ కర్లపల్లి కురుబ శ్రీరాములు, తో పాటు మరికొందరు నాయకులు ఉన్నారు.

# అక్రమంగా మహిళా సంఘం సొమ్ము స్వాహా...!

- సదరం క్యాంపుకు రూ.12000 బిల్లులు డ్రా...
- ప్రశ్నించే అధ్యక్షులు లేకనే అధికారులు అక్రమ బిల్లులు...



**ధర్మవరం అర్బన్ మార్చి 30, మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి మహిళా సభ్యురాలు లక్షాధికారులను చేయాలని దృఢ సంకల్పంతో స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడానికి ప్రతినిత్యం కృషి చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో వెలుగు అధికారులు ముఖ్యమంత్రి సంకల్పాన్ని నీరుగార్చుతూ మహిళా సంఘాలు సొమ్మును స్వాహా చేస్తూ మహిళల సొమ్ముకు భద్రత లేకుండా పోతుంది. ప్రశ్నించే మండల సమైక్య అధ్యక్షురాలు లేకపోవడంతో వెలుగు నిధులు ఇష్టారాజ్యంగా బిల్లులు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధర్మవరం దుర్గాభవాని మండల సమైక్యలో 38 వివోఏ సంఘాలు ఉన్నాయి. ఇందులో 9040 మంది మహిళా సభ్యులు కలరు. ఈ సంఘ సభ్యులకు ఆయా బ్యాంకు పరిధిలో రూ. 50 కోట్లు నిధులు, శ్రీ నిధి కింద రూ. 9 కోట్లు, ఉన్నతి నిధులు రూ. 70 లక్షలు, మండల సమైక్య కింద లక్షలు నిధులను మహిళా సంఘ సభ్యులకు తక్కువ వడ్డీతో జీవన ఉపాధి కోసం మహిళలకు అందించారు. వాయిదాల పద్ధతిలో ప్రతినెల చెల్లింపు చేస్తున్నారు.

పక్క దారి పడుతున్న నిధులు... ప్రతి గ్రామము నుంచి స్వయం సహాయక సభ్యురాలు తన వాటాగా గ్రామ సమైక్యకు రుణాలు చెల్లింపు చేస్తారు. ఆ రుణాలను మండల సమైక్యకు సుమారు 75% చెల్లింపు చేస్తారు. దుర్గ భవాని మండల సమైక్య ద్వారా గ్రామ సంఘాల్లో ఉన్న మహిళా సంఘాలకు జీవనోపాధి కోసం తక్కువ వడ్డీతో మండల సమైక్య రుణాలను అందజేస్తారు. ఈ రుణాలు ద్వారా వచ్చిన వడ్డీతో మండల సమైక్యలో ఏవైనా కార్యక్రమాలు జరిగినప్పుడు ఆ నిధులను ఖర్చు చేస్తారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపు నిర్వహిస్తారు. వీటి కోసం కార్యక్రమము నిర్వహించినప్పుడల్లా రూ. 12 వేల రూపాయలు.. టెంటు, కుర్చీలు, వైద్యులకు భోజనాలు, టీలకు ఖర్చు చేస్తున్నట్లు రికార్డుల్లో లెక్కలుచూపుతున్నారు. కానీ ప్రభుత్వ ఆసుపత్రి భవనము యందు సదరం క్యాంపు నిర్వహిస్తున్నారు. కేవలం 12 కుర్చీలు వెలుగు అధికారులు ఏర్పాటు చేశారు. కానీ ఓ ప్రైవేట్ సప్లయర్స్ ద్వారా అక్రమంగా బిల్లులు పొంది మహిళా సంఘం సభ్యుల సొమ్ము వెలుగు ఏపీఓ స్వాహా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో పాటు కార్యాలయంలో నిర్వహించే సమావేశాలకు, శిక్షణా తరగతులకు తక్కువ మంది సభ్యులు వచ్చినప్పటికీ హాజరు శాతం ఎక్కువ చూపి స్టేషనరీ బిల్లుల నిధులు ఆ శాఖ అధికారులు కాజేస్తున్నట్లు తెలుస్తుంది. అవగాహన లేని అధ్యక్షులు నియామకములనే మండల సమైక్య నిధులు అక్రమంగాస్వాహాచేస్తున్నట్లుతెలుస్తుంది. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేస్తే మరిన్ని విషయాలు వెలుగు చూస్తాయని స్వయం సహాయక సంఘ సభ్యులకు కోరుతున్నారు



# ఇళ్లు లేని పేదలందరికీ పక్కా గృహాలమంజూరుకు కృషి : ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం మార్చి 30 మనం న్యూస్ :** ఇళ్లు లేని పేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతానని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని 22వ వార్డులో సోమవారం నిర్వహించిన "పేదలకు ఇళ్ల పండుగ" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదలకు ఇళ్ల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు 1.50 లక్షల పేదల పక్కా ఇళ్లు,మరోలక్షటిడ్కోఇళ్లను ప్రారంభించా మన్నారు. 2014-19మధ్యతెలుగుదేశంప్రభుత్వ హయాంలో మూడు విడతల్లో నిర్వహించిన సామూహిక గృహప్రవేశాల ద్వారా పది లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించడం జరిగిందని గుర్తుచేశారు.అయితే, 2019లో ప్రభుత్వం మారడంతో దాదాపు 6.50 లక్షల ఇళ్ల నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చాక, పేదల ఇళ్ల పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఆగిపోయిన నిర్మాణాలను తిరిగి ప్రారంభించి, ఇప్పటికే రెండుసార్లు సామూహిక గృహప్రవేశాలు నిర్వహించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో లబ్ధిదారుడికి రూ. 2.50 లక్షల సబ్సిడీ అందజేస్తున్నాయన్నారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో మంజూరై, ఆగిపోయిన 1007 టిడ్కో ఇళ్లను ఏడాది కాలంలో పూర్తిచేయించి లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైనప్రతిపేదవాడికి సొంతింటి కల నెరవేర్చేలా చర్యలు తీసుకుంటామని కాలవ శ్రీనివాసులు స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత డైరెక్టర్ టశీకశాల హనుమంతు, మాజీ కౌన్సిలర్లు ఆనంద్, కడ్డిపూడిమహబూబ్‌బాషా,కావలిరవి, భలే శంకర్, బండి భారతి, ప్రశాంతి, సుమలత, అగ్రహారం కిరణ్, మల్లి,జావేద్ తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ప్రారంభించిన జె.రామ్ చరణ్ యాదవ్

**సింగనమల మార్చి 30 మనంన్యూస్ :** సింగనమల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల జూనియర్ కాలేజ్ దగ్గర ఋషి శృంగ మహాముని స్వామి జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించిన జె రాంచరణ్ యాదవ్. ఈ ప్రారంభ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా సింగనమల ఎస్సై విజయ్ కుమార్ ఉల్లికల్లు రంగారెడ్డి హాజరయ్యారు శ్రీ రుషశృంగ మహాముని వారి చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి చలివేంద్రం ప్రారంభించారు,వేసవిలో బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రంప్రారంభోత్సవం గొప్పసేవాకార్యక్రమంఅన్నారు. అలాగే మజ్జిగ/నీరుపంపిణీతోమొదలుపెట్టారు ఈకార్యక్రమంప్రజలకుఉపశమనం కలిగిస్తుందని, సేవాభావం గొప్పదని సింగనమల ఎస్సై ఉల్లికల్లు రంగారెడ్డి పేర్కొన్నారు



# రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులుగా డాక్టర్ శ్రీనివాసమూర్తి బాధ్యతలు స్వీకరణ

**– హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ చైర్మన్‌లు**




**మడకశిర,మార్చి 30,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ డి.శ్రీనివాస్ మూర్తి సోమవారం తన పదవి బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మనారాయణలు హృదయ పూర్వక అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడాక్టర్ శ్రీనివాస్ మూర్తి తెలుగుదేశంపార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తూ, పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్న సేవలకు తగిన గుర్తింపు లభించిందన్నారు. రేపటి భవిష్యత్తు తరాల హక్కులను పరిరక్షించే పవిత్రమైనబాధ్యతను ముఖ్యమంత్రిచంద్రబాబుఅయనభుజాలపై పెట్టారన్నారు. సిఎం అప్పగించిన పదవి విధినిర్వహణలో సఫలీకృతం కావాలని,తద్వారా రాష్ట్రబాలల హక్కులు పరిరక్షించబడాలని, ప్రభుత్వానికి మంచిపేరును తీసుకొస్తారని వారు తమ నమ్మక విశ్వాసం తో ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.



# నిర్మాణం నిలిచిపోయిన అంగన్వాడీ భవనం




**నార్పల మార్చ్30 మనంన్యూస్ :** ఉయ్యాలకుంట కాలనీలో అంగన్వాడీ భవ నం అర్థాంతరంగానిలిచిపోయిందని సిపిఐమండలనాయకులు సాకే గంగా ధర విమర్శించారు. అంగన్వాడి భవనం నిర్మాణానికి నిధులు లేవని ఐసిడిఎస్ అధికారులుచెప్పడంఅనుమానాలకుదారితీస్తోందనితెలిపారు. ఇక్కడి అంగన్వాడి భవనాన్ని సంబంధిత అధికారులు త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేయాలని సిపిఐనాయకులు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిపిఐ సహాయకార్యదర్శిచేపలరామాంజి,సుధాకర,వడ్ల సూర్యనారాయణపాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరు అవుతున్న ఎల్లుట్ల ఎస్సీ కాలనీ వాసులు..

**పుట్లూరు మార్చి 30 మనంన్యూస్** : శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ మరియు పుట్లూరు మండల అధ్యక్షులు పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ఎల్లుట్ల గ్రామ ఎస్సీ విభాగం అధ్యక్షుడు మిద్దె నారాయణస్వామి ఆధ్వర్యంలో ఎల్లుట్ల ఎస్సీ కాలనీ వైఎస్ఆర్సీపీ నాయకులు పుట్లూరు మండల ప్రధాన కార్యదర్శి మిద్దె నారాయణస్వామి, సత్యమయ్య, పెద్ద కటమయ్య,మండల ప్రచార విభాగం అధ్యక్షుడు పవన్ కుమార్ పుల్లయ్య,చిన్ననారాయణ, ఓబులేసు,యేసయ్య, లక్ష్మయ్య,ఆనంద్, అనిల్, మనోజ్,అది,పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు..



# ఉపాధి హామీ సిబ్బంది దోపిడీకి అలవాటు పడ్డారు



**నార్పల మార్చి 30 మనం న్యూస్ :** మండల వ్యాప్తంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉపాధి హామీ సిబ్బంది అవినీతి, అక్రమాలకు ప్రజల సొమ్ము దోపిడీకి అలవాటు పడ్డారని టిడిపి నాయకులు ఆకుల అనిల్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ సమావేశ మందిరంలో సోమవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందం గ్రామసభను ఏర్పాటు చేసింది. గ్రామసభ నిర్వహణ సమాచారం గ్రామస్తులకు కానీ, మీడియాకు గాని ఉపాధి హామీ సిబ్బంది తెలియజేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభలను తూతూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పనులు కొండలు గుట్టల్లో చేసిన చోటే చేస్తున్నారని, దొంగ మాస్టర్‌లతో సొమ్ము చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలీలతో డబ్బులు వసూలు చేసుకుని బిల్లులురాయడానికి అలవాటు పడ్డారని విరుచుకుపడ్డారు.తమవద్దఆధారాలుఉన్నాయని పేర్కొన్నారు. పండ్ల తోటల పెంపకంలో భారీగా అవినీతి చోటు చేస్తుందని జిల్లా స్థాయి అధికారులు పండ్లతోటల పెంపకం బిల్లులు తనిఖీలు నిర్వహించాలని ఈ విషయాన్ని ఉపాధి హామీ పీడీ దృష్టికి తీసుకెళామని వెల్లడించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలకు, గ్రామస్తులకు గ్రామ సభ నిర్వహణ పట్ల ఎలాంటి సమాచారం లేకుండా నిర్వహించడం దుర్మార్గమని విరుచుకుపడ్డారు. టిడిపినేతఆకులఅనిల్ కుమార్, సిపిఐ నాయకులు సూర్యనారాయణ తీవ్ర ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఏపీవోరమేష్‌రామారావుమౌనంగా కూర్చుండిపోయారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఆకుల తేజ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా లక్ష్మీనారాయణ

- 45 ఓట్లతో అధ్యక్ష పదవి కైవసం చేసుకున్న లక్ష్మీనారాయణ
- 22 సంవత్సరాల అనంతరం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహణ



**ధర్మవరం అర్బన్, మార్చి 30 మనంన్యూస్** : ధర్మవరం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా పి. లక్ష్మీనారాయణ అత్యధిక ఓట్లతో గెలుపొందాడు. 22 సంవత్సరాల నుంచి ధర్మవరం కోర్టులో బార్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా సీనియారిటీ ప్రకారం ఎన్నుకునేవారు. ప్రస్తుతం 22 సంవత్సరాల అనంతరం బార్ అసోసియేషన్ ఎన్నికలు పోటాపోటీగా నిర్వహించారు. సోమవారం ధర్మవరం బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులైన సీనియర్ న్యాయవాదులు కృష్ణారెడ్డి, దస్తగిరి, భార్గవిలు ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీపడిన పి. లక్ష్మీనారాయణకు 45 ఓట్లు, శింగంశెట్టి కృష్ణమూర్తికి 16 ఓట్లు, సాకే రామంజినేయులుకు 16 ఓట్లు పడ్డాయి.దీంతోఅత్యధిక మెజార్టితోలక్ష్మీనారా యణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎంపిక య్యాడు. ఉపాధ్యక్ష పదవికి పోటీపడిన కె.రామ చంద్రారెడ్డికి 41ఓట్లు.జె.సుమలతకు 34ఓట్లుపడటంతో రామచంద్రారెడ్డి ఉపాధ్యక్షుని పదవికి ఎంపిక య్యాడు. ప్రధాన కార్యదర్శిగా కిషోర్కుమార్, ట్రెజరర్గాగా బిల్లే రవి, లైబ్రరీ సెక్రటరీగా నరసిం హమూర్తి, ఈసీమెంబర్లుగాప్రసాద్, బాబా ఫక్రుద్దిన్, భార్గవి, శివకుమార్,వెంకటరామిరెడ్డి, వీవీప్ర సాద్లు ఏకగ్రీవంగాఎంపికయ్యారు.నూతన అధ్యక్ష ఉపాధ్యక్షుడు.ప్రధాన కార్యదర్శి , ట్రెజరర్లను బాల్ అసోసియేషన్న్యాయవాదులు పూలమాలలతో ఘనంగా సన్మా నించారు.ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు లక్ష్మీనారాయణమాట్లాడుతూన్యాయవాదులసమ స్యలపరిష్కారానికితనవంతుకృషిచేస్తానని తెలిపారు.




# ప్రజా సమస్యల పరిస్కార వేదికలో వచ్చిన వినతుల పరిస్కారనికి చర్యలు

**ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రాజు**



**మడకశిర,మార్చి 30,మనంన్యూస్:** ప్రజా సమస్యల పరిస్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన వినతులు పరిష్కరానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిస్కార వేదిక ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన క్యాంపు కార్యాలయంలో ప్రజలనుంచి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించి బాధితులకు తగిన న్యాయం చేయాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులకు అయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు.ప్రజలే నా బలం,వారి సంక్షేమమే నా పరామవదిగా తన కర్తవ్యాన్ని బాధ్యతగా నిర్వహించడం జరుగుతుందన్నారు.మడకశిర నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనను బాధితులు నిస్సంకోచంగా,నేరుగా నా దృష్టికి తీసుకుని రావాల్సిందిగా అయన చూచించారు.ప్రజలకు సేవా చేసేందుకు తనవంతు బాధ్యతగా ఎల్లవేళల ముందుంటానని ఎమ్మెల్యే ప్రజల భరోసా నిచ్చారు.



# దశాబ్దాల కల నెరవేర్చిన సునీతమ్మ

**– 69 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం – హర్షం వ్యక్తం చేస్తున్న రంగంపేట గ్రామస్తులు**



**ఆత్మకూరు మార్చి 30 మనంన్యూస్ :** ప్రజలు కోరుకునేది మనులు కాదు మాన్యాలు కాదు కేవలం గ్రామాల అభివృద్ధి మాత్రమే అభివృద్ధి చేసిన వారికే ఆత్మీయులుగా పల్లె ప్రజలు ఉంటారు ప్రజల మనసులను గ్రహించిన పరిటాల కుటుంబం ఎమ్మెల్యే పరిటాల సునీత అదే బాటలో వెళ్తూ గ్రామాల అభివృద్ధి బాటలో నడిపిస్తూ మన్ననలు పొందుతున్నారు మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో అభివృద్ధి పరుగులు తీరుస్తుంది గతంలో పాలకులు కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన మాత్రమే చేసి గ్రామ అభివృద్ధిని విస్మరించారని రంగంపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కొంతమంది ప్రజలు ఆరోపించారు ప్రస్తుతం ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామ అభివృద్ధి కోసం 69 లక్షల రూపాయల నిధులతో అనంతపురం తగరగుంట ప్రధాన రహదారి నుండి రంగంపేట గ్రామంలోనికే లింక్ రహదారికి సిమెంట్ రోడ్డు నిర్మాణం వేస్తున్నారు దాదాపుగా 800మీటర్లు నిర్మాణం చేపడుతున్నట్లు రంగంపేట గ్రామనాయకులుబాలఉజ్జినప్పతెలిపారు సోమవారం పర్యటనలలో భాగంగా తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌శ్రీనివాసులుకొంతమందితోకలిపి రంగంపేట గ్రామసిమెంట్‌రోడ్ నిర్మాణాన్ని పరిశీలించారు దశాబ్దాల కల పరిటాల కుటుంబం నెరవేర్చిందని గ్రామంతరపున పరిటాల సునీతమ్మ కు ధర్మవరపు బాలాజీకి హర్షం వ్యక్తం చేశారు గ్రామ అభివృద్ధికి కృషి చేసిన నాయకులకు పరిటాల కుటుంబం కు ఎల్లవేళలారుణపడిఉంటామనికృతజ్ఞతలు తెలిపారు

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుగా డాక్టర్ శ్రీనివాస మూర్తి బాధ్యతల స్వీకరణ

**మడకశిర,మార్చి 30,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ధోని శ్రీనివాస్ మూర్తి సమవారం తన పదవి బాధ్యతలను స్వీకటించారు.సోమవారం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యదర్శి ఉమాదేవి సమక్షంలో నూతన చైర్మన్ వేటుకూరి ఎవిఎస్ సూర్యనారాయణ రాజుతో పాటు సభ్యులుతో కలసి అయన తన పదవి బాధ్యతలను చేపట్టారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నూతన కార్యవర్గంనకు



కార్యదర్శితో పాటు సిబ్బంది ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూబాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా తన వంతు బాధ్యతగా పని చేస్తామని అయన తెలిపారు.తోటి సభ్యులు అందరు సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణలో దేశంలోనే ఏపీని అగ్రస్థానంలో నిలిపెందుకు బాధ్యతగా కృషి చేస్తామన్నారు.జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో చైల్డ్ ఫ్రెండ్లి రాష్ట్రంగా ఏపీని నిలుపుతా మన్నారు.బాలల హక్కులకు భంగం వాటిల్లితే తక్షణమే కమిషన్ దృష్టికి తీసుకుని రావాల్సిందిగా అయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు కెజి వెంకట పద్మ లత, ఉండవల్లి గాంధీ బాబు,చల్లా మధు సూదనరావు,గంగా సూర్యనారాయణ,పి నాగ మానషలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభిమానుల సమక్షంలో అంగరంగ వైభవంగా జెడ్పిటిసి డిసి అశోక్ జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి టౌన్ మార్చి 30 మనం న్యూస్ :** అభిమానుల సమక్షంలో సోమందేపల్లి జెడ్పిటిసి డీసీ అశోక్ జన్మదిన వేడుకలు సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. నల్లగొండ రాయుని పల్లి వద్ద గల నూతన ఫ్యాక్టరీలో వైసీపీ శ్రేణులు అభిమానులు పాత్రికేయులు మనం సత్యసాయి జిల్లా బోయ శ్రీనివాసులు, సోమందేపల్లి మండల మనం విలేకరి కావేటీ ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానుల కేరింతల నడుమ కేకులు కట్ చేసి, దుశ్యాలవాలు కప్పి, పూలమాలలు వేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన ప్రతి ఒక్కరికి జెడ్పిటిసి అశోక్ ఘనంగా విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో వైసీపీ మండల కన్వీనర్ గజేంద్ర, సోమందేపల్లి మండల పట్టణ ఉపాధ్యక్షులు గట్ట మంజు,వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి, మాజీ డీలర్ రవీందర్ రెడ్డి, డీలర్బాబు,గూడూరు రమేష్,లాయర్ బాలాజీ, గుడిపల్లి కళ్యాణ్, సూర్య ప్రతాప్ రెడ్డి, ఇమామ్ వలి, గోవింద్ రెడ్డి, ఎంపిటిసి సాయిరాం, కొత్తపల్లి కుమార్, సూరి, బ్రాహ్మణపల్లి సూరి, గుడిపల్లి సోము, తదితరులు ఉన్నారు.



## వేసవి కాలంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి

**ధర్మవరం అర్బన్ మార్చి 30 మనం న్యూస్ :** వేసవికాలంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీస ుకోవాలని డాక్టర్ భాగ్యలక్ష్మి, సిడిపిఓ జయంతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాయి నగర్లో గల అంగన్వాడీ కేంద్రంలో పసిపిల్లల తల్లిదండ్రులకు వయోవృద్ధులకు ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న పిల్లలు, గర్భవతులు, వయోవృద్ధులు ఎండ సమయంలో మధ్యాహ్నం వేల అనవసరంగా బయట తిరగరాదని, రోడ్డుపై తినుబండారాలను తినరాదని, ద్రవపదార్థాలను ,నీళ్ల, మజ్జిగ, టెం



కాయ నీళ్లు, ఇంటి యందు తయారు చేసుకున్న పళ్ళ రసాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. నిమ్మరసం కళ్ళు తిరగడం లాంటి సమయంలో ఓఆర్ఎస్ ద్రవాన్నిసేవించాలని, ఓఆర్ఎస్ పాకెట్స్ అంగన్వాడీ కేంద్రములలో ఉచితంగా లభిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఎండ సమయంలో తలకు టోపీ, గొడుగు లాంటివి , నూలు వస్త్రాలు, తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగాఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేసి డిపో మేనేజర్ కు ఓఆర్ఎస్ పాకెట్లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ యూపీఎస్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత, ఎంఓ అసిస్టెంట్ అన్న లక్ష్మీనారాయణ, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్, ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్




- మొదటి బహుమతి 30 వేలు విన్నర్స్ కప్, రెండవ బహుమతి 15వేలు రన్నర్స్ కప్పు ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి
- పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు డి. ఏం నాగభూషణ, డి.తిప్పేస్వామి

**బెళుగుప్ప మార్చి 30 మనం న్యూస్ :** మండల కేంద్రమైన బెళుగుప్ప ఎన్టీఆర్ స్టేడియ ంలో సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 వ తేదీ బుధవారం నుండి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పాఠశాలకరస్పాండెంట్మారెన్న, పాఠశాల డైరెక్టర్లు డి.ఎం నాగభూషణ, డి.తిప్పేస్వామి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహిం చాలన్న ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తు న్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా ఈ టోర్న మెంట్ లో విజయం సాధించిన మొదటి జట్టుకు 30 వేల రూపాయల నగదుతో పాటు విన్నర్స్ కప్, రన్నర్స్ జట్టుకు రన్నర్స్ కప్ తో పాటు 15 వేల రూపాయల నగదును, అందిస్తూ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతులను కూడా అందజేస్తున్నా మన్నారు. 1 వ తేదీ బుధవారం ముఖ్య అతిథుల చేత ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నా మన్నారు. అదేవిధంగా 1వ తేదీ నుండి జరగబోవు టోర్నమెంట్ లో ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతిని కూడా అందజేస్తామన్నారు. కావున బెళుగుప్ప కు సమీపంలోని ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల గ్రామీణ ప్రాంత క్రీడాకారులతో పాటు, కనేకల్, ఆత్మకూరు, మండలాలకు చెందిన గ్రామీణ క్రీడా కారులు కూడా పాల్గొనవచ్చును. ఇప్పటికే దాదాపు 30 టీం లకు పైగా నమోదు చేసుకున్నారన్నారు. కావున ఇంకా ఎవరైనా క్రికెట్ జట్లు ఈ బెళుగుప్ప లో జరగబోవు టోర్నమెంట్ లో పాల్గొనదలచిన జట్లువెంటనేక్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు విజయ్ కుమార్(9959923623),రుద్ర (7386251519) సంప్రదించి తమ జట్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు టి.మారెన్న, డి.ఎం నాగభూషణ, డి. తిప్పేస్వామి పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లనుపూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం రక్షణ కొనసాగించాలి

– ఏపీఎస్సీఎస్టీఈడబ్ల్యూఏ డిమాండ్

**అనంతపురం, మార్చి 30 మనంన్యూస్ :** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడంతో పాటు, వారికి ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద లభించే రక్షణను యధావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ఉద్యోగుల సంక్షేమ సంఘం (ఏపీఎస్సీఎస్టీఈడబ్ల్యూఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం ప్రతినిధులు సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘంనాయకులుమాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలలో నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానాలు చేసి కేంద్రానికి పంపారన్నారు. ఈ తీర్మానాలు వారి సామాజిక వెనుకబాటుతనాన్ని అధికారికంగా ధృవీకరిస్తున్నాయన్నారు. ఒక వ్యక్తి తన వ్యక్తిగత విశ్వాసాల ప్రకారం మతం మారినంత మాత్రాన సమా జంలో అతను ఎదుర్కొనే కుల వివక్ష మాయం కాదని, దళితులపై దాడులు జరిగేటప్పుడు నిందితులు వారి సామాజిక మూలాలను చూసే దాడులు చేస్తున్నారు తప్ప వారి వ్యక్తిగత మతాన్ని కాదన్నారు. కావున వారికి అట్రాసిటీ చట్టం వర్తించదని వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నా యన్నారు.సుప్రీం కోర్టులో జరుగుతున్న వాదనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి న్యాయ నిపుణులతో సంప్రదించి గట్టి వాదనలు వినిపించాలని, దళితక్రైస్తవులహక్కులకుభంగంకలగకుండా చూడాలని కోరారు. క్షేత్రస్థాయిలో పోలీసులుఅట్రాసిటీ కేసులు నమోదు చేయడంలో వెనుకాడకుండా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని, బాధితులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీఎస్సీఎస్టీఈడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, గౌరవ సలహాదారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## కమర్శియల్ గ్యాస్ సిలెండర్లను మాత్రమే వినియోగించాలి

- ప్రభుత్వ సబ్ సిడి సిలెండర్ వాడితే కఠిన చర్యలు తప్పవు
- హోటళ్లు టీ బంక్ ఇతరాత్ర వ్యాపారవర్గాలయజమానులతో సమావేశం
- తహసీల్దార్ లక్ష్మీనరసింహం ఎస్ఐ వలీభాషలు



**అమరాపురం,మార్చి 30,మనంన్యూస్:** అమరాపురం మండలంలో వ్యాపార వర్గాల వారు కమర్శియల్ గ్యాస్ సిలెండర్ ను మాత్రమే వినియోగించుకోవాలని,ఎవరైనా ప్రభుత్వ రాయితీ సిలెండర్ ను ఉపయోగిస్తే మాత్రం అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని స్థానిక తహసీల్దార్ లక్ష్మీనరసింహం,ఎస్ఐ ఎస్.వలీ బాషాలు హెచ్చరించారు.అమరాపురం పట్టణంలోని హేమ మండల సమైక్య(వెలుగు) కార్యాల యంలోని సమావేశ భవనం నందు సోమవారం పట్టణంలోని హోటళ్ల,టీ బంక్,ఇతరాత్ర వ్యాపార వర్గాల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా ప్రభుత్వ రాయితీ సిలెండర్ వినియోగిస్తున్న హోటళ్ల లలో అకస్మిక తనిఖీలు చేపట్టగా సిలిండర్ లను సిజ్ చేసి 6మంది పై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.కావున ఇకనుంచి హోటల్,టీ బంక్,ఇతరాత్ర వ్యాపార లావా దేవి అంగళ్లల్లో అక్రమంగా రాయితీ గ్యాస్ సిలిండర్ ను వినియోగిస్తే మాత్రం ఉపేక్షించేప్రసక్తే ఉండదన్నారు.గృహ వినియోగశీ నకు వినియోగించే ప్రభుత్వ రాయితీ సిలెండర్ కోసం లబ్ధిదారులు బుక్ చేసిన సకాలంలో నే సదరు గ్యాస్ సిలిండర్ ఏజెన్సీ వారు సిలిండర్ సరఫరా చేయక పోతే తమకు పిర్యాదు చేయాల్సిందిగా వారు తెలిపారు.ఏది ఏమైనను హోటల్,అంగళ్ల లలో కమర్శియల్ గ్యాస్ సిలిండర్ తప్పా,రాయితీ సిలిండర్ ను వినియోగిస్తే మాత్రం శాఖ పరమైన చర్యలుతప్పవనితహసీల్దార్,ఎస్ఐ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్లు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సమావేశంలో పట్టణంలోని హోటల్,టీ బంక్ ఇతరాత్ర వ్యాపార అంగళ్ళు యజమానులు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండువగా వద్దికెరె శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మారథోత్సవం

– ఇసుకవేస్తే నేలరాలనంతగా భక్తజనం





**మడకశిర,మార్చి 30,మనంన్యూస్:** కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా, హిరియూరు తాలూకు ప్రసిద్ధి గాంచిన పుణ్య క్షత్రమైన వద్దికెరె శ్రీ సిద్దేశ్వర స్వామి వారి బ్రహ్మరథోత్సవం సోమవారం కన్నుల పండువగా,అత్యంత వైభావంగ నిర్వహించారు.ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి, వెండి, బంగారు ఆభరణాలతో,వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి,మహా మంగళ హారతిని చ్చి,భక్తులకు తీర్ధ ప్రసాదం వితరణ చేసారు.సాయంకాలం దేవాలయం ఎదురుగా స్వామి వారి రథంనకు వివిధ గజమాలలతో అతి సుందరంగా సిద్ధం చేసిన రథంలో గర్భగుడి నుండి స్వామి వారి ఉత్సవ మూర్తిని మేళా తాళాతో తీసుకొచ్చి బ్రహ్మ రథోత్సవంలో కూర్చుండ బెట్టి మహా మంగళ హారతినిచ్చి భక్తిశ్రద్దలతో రథం లాగి భక్తులు తమ మొక్కుబడిని తీర్చుకున్నారు.దేవాలయం అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలోభక్తులకుఅన్నదానంనిర్వహించారు.స్వామివారిబ్రహ్మ రథోత్సవం లో ఇసుకవేస్తే నేలరాలేనంతగా భక్తజనంపాల్గొనడంవిశేషం.ఈ కార్యక్ర మంలోఈ ప్రాంతవాసులే కాకకర్నాటక,తమిళనాడు,ఉమ్మడిఅనంతపురము జిల్లాలకుచెందినవివిధప్రాంతాలనుంచివేలాదిసంఖ్యలోభక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారునికి పక్క గృహం..ఇది కూటమి ప్రభుత్వ నిర్దిష్ట లక్ష్యం

- రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్
- గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి పాల్గొన్న పత్తి చంద్రశేఖర్



**అనంతపురం, మార్చి 30 మనంన్యూస్ :** ప్రతి లబ్ధిదారుడికి పక్కా గృహాన్ని మంజూరు చేయడమే కూటమి ప్రభుత్వ నిర్దిష్ట లక్ష్యమని, జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ మూడవ వార్డులో ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం ద్వారా నిర్మించిన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మార్గదర్శకంలో.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్దిష్ట సంకల్పంతో రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సొంత ఇంటి కలలు సాకారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పత్తి చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర పి 4ను జయప్రదం చేయాలి

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలి
- ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు ,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు



**మడకశిర,మార్చి 30,మనంన్యూస్:** స్వర్ణాంధ్ర పి 4 కార్యక్రమాలను జయప్రదం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చేరే విదంగా ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా పాటు పడాల్సిందిగా ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు తెలిపారు. మడకశిర పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్ణంధ్ర పి4 కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గం ప్రత్యేక అధికారితో పాటు నియోజకవర్గం లోని ఎంపీడీఓ,తహసీల్దార్, తదితర శాఖ ల అధికారులు,ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చడమే పి4 యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.జీరో పోవర్టి ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం వికసిత్ భారత్ లో భాగంగా 2047 స్వర్ణాంధ్ర ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్న విషయం తెల్సిందే నన్నారు.2029 నాటికి మార్గదర్శకులు బంగారు కుటుంబాలు అన్నింటిని పేదరికం నుండి నిర్మాణాత్మకమైన విదంగా విస్తరింప చేయదగు నమూనా ద్వారా అభివృద్ధి చెందే విధంగా ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. ఆర్థిక అభివృద్ధి బాగమవుతున్న లేదా దోహదపడుతున్న అభివృద్ధి చెందిన కుటుంబాలు సమాజానికి తిరిగి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నమార్గదర్శకులుపురోగతికోసం మార్గదర్శకత్వం కోరుకుంటున్న వాటిని వెలికి తీయని సామర్థ్యం గలబలహీనకుటుంబాలు మార్గదర్శకత్వం, మద్దతు అవసరమున్న బంగారు కుటుంబాలను గుర్తించి స్వర్ణాంధ్ర 2047 క్రింద రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా 10 మార్గదర్శక సూత్రాలు పెట్టుకుందన్నారు.వాటిలో ప్రధానమైనది ఐదేళ్లలో పేదరికం నిర్మూలించడం, బలహీన కుటుంబాల కోసం బలమైన సంక్షేమ వ్యవస్థ ద్వారా మద్దతు ఇవ్వడం, రాష్ట్రం వెనుకబడిన వర్గాల వారికి సంపన్నులో సాధికారతను కల్పించే పర్యావరణ వ్యవస్థను ప్రోహిస్తుందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా స్థిరమైన డీజీపీ వృద్ధి ప్రైవేట్ సంపదను సృష్టించి స్థిరమైన సమాజ మద్దతుతో విజయం సాధించిన సంపన్నులు సమాజానికి తిరిగి ఇవ్వడానికి ఆసక్తిగా ఉన్నారన్నారు. జీరో పోవర్తి పి4 విధానము పేదరికపు విష వలయాన్ని విచ్చిన్నం చేయడానికి నిరుపేదలకు సాధికారత కల్పించే దిశగా ప్రైవేటు వనరులను నిర్దేశించి స్వీయ నిరంతర పర్యావరణ వ్యవస్థను నిర్మించడం ద్వారా తిరిగి స్ఫూర్తిని కొనసాగుతుందన్నారు. జీరో పోవర్తి పి4 విధానము సంపన్నులను మార్గదర్శి మరియు వెనుకబడిన వారిని బంగారు కుటుంబాన్ని ఒకచోట చేర్చి ఇద్దరి అవసరాలకు అనుగుణంగా మద్దతు నిలుస్తుందన్నారు. సంపన్న వ్యక్తులు, కార్పొరేట్ వ్యవస్థ వారికి ఉత్తమంగా సరిపోయే పద్ధతుల్లో ఇవ్వగలడాన్ని నిర్ధారిస్తూ అందుబాటులో ఉన్న అనుకూలమైన సహకారాలను సులభతరం చేస్తుందన్నారు. దీనిలో భాగంగా చిన్న వ్యాపారుల ఇంక్యుబేషన్,విద్యార్థులకు కౌన్సిలింగ్, ప్రొఫెషనల్ నెట్వర్క్ లకు అనుసంధానం చేయడం సాంకేతిక అక్షరాస్యత కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.సూక్ష్మసాగునీటిపారుదలను అందించడం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థులకు స్కాలర్షిప్ కల్పించడం, వైద్య చికిత్సకు నిధులు సమకూర్చుడం, అనాథ ఆశ్రమాలు అభ్యాస సాధనాలు సమకూర్చుడం, గ్రామ మండలాన్ని దత్తత తీసుకోవడం సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. కుటుంబాలను దత్తత తీసుకోవడం పేదరికం నుండి వారిని ఉద్ధరించడానికి ఒక కుటుంబాన్ని ఆదుకోవడం వంటి కార్యక్రమంలో భాగంగా మార్గదర్శకాలు సహకారాలు పూర్తిగా స్వచ్ఛందంగాఇందులోఉంటాయన్నారు. మడకశిర నియోజకవర్గంలో బంగారు కుటుంబాలుగా 4108, మార్గదర్శలు 932 ఉన్నారన్నారన్నారు. స్వర్ణాంధ్రలో భాగంగా మార్గదర్శకులు బంగారు కుటుంబాలకు విద్య, వైద్య, పరిశ్రమలో, వాణిజ్య, వ్యవసాయ రంగాలలో బంగారు కుటుంబాలకు బాసటగా నిలవాలన్నారు. ఇందులో భాగంగా మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచిన మార్గదర్శకలుగా మడకశిర పట్టణం కెనరా బ్యాంక్ వారు రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నరసింహమూర్తి లకు ప్రశంస పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీకర్, మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్,ఎంపీడీఓలుసోనిబాయి,డాక్టర్ పి.కేశవరెడ్డి,డి.రామారావు,గంగాధర్,శాస్త్రి,తహసీల్దార్లు శ్రీధర్,సుబ్బారావు,లక్ష్మీనరసింహ,కళ్యాణ్ చక్రవర్తి, నాగరాజు,వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది,టిడిపిమండలకన్వీనర్లు, సింగల్ విండోఅధ్యక్షులు,బంగారుకుటుంబాలు నాయకులు,కార్యకర్తలుకూటమినాయకులు పాల్గొన్నారు.



# మడకశిర ఆర్టీసీ డిపోలో నెలకున్న సమస్యలను పరిష్కరించాలి

– మడకశిర డిపో మేనేజర్ రంగ బాష్యంకు యూనియన్ నాయకులు వినతి

**మడకశిర,మార్చి 30,మనంన్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపోలో నెలకున్న సమస్యను పరిసజారించాలని కోరుతూ మడకశిర ఎపీపీటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ఆధ్వర్యంలో డిపో మేనేజర్ రంగ బాష్యంకు సోమవారం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ డ్రైవర్లకు పని భారం పెంచుతున్న శ్రీశైలం సర్వీసును వెంటనే సవరించాలన్నారు. నిలిపివేసిన సర్వీ సులను వెంటనే పునరుద్ధరిం చాలన్నారు. టిమ్ములకు చార్జింగ్ సరిగ్గా అందించని పవర్ బ్యాంకుల, కేబుల్స్ సమస్య పరిష్కరించా లన్నారు. సిబ్బందికి ఇవ్వాల్సిన ఏపి ఎస్ ఇంక్రిమెంట్లో ఆలస్యమైన అందువల్ల వచ్చిన నష్టాన్ని వెంటనే భర్తీ చేయాలన్నారు.వీటితోపాటు డిపోలో నెలకున్న సమస్యలు,తమడిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఎ మడకశిర డిపో కార్యదర్శి కరియప్ప, కమిటీ సభ్యుడు డ్రైవర్ అజీజ్ తదితరులు కలసి డిఎం రంగ బాష్యం కు వారు మెమెరాండం అందించారు.



# రఘు మేడీజీ హై స్కూల్ బ్యానర్లను దహనం చేస్తున్న పిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు

పిఎస్యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర

**ధర్మవరం అర్బన్ మార్చి 30 మనం న్యూస్:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు చేపడుతున్న రఘు మేడీజీ హై స్కూల్ బ్యానర్లను పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట దయానం చేయడం జరిగింది అనంతరం పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజూరు నరేంద్ర మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా ఏర్పడుతున్న రఘు మేడీజీ స్కూల్ పాఠశాల వారు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ధర్మవరం పట్టణంలో బ్యానర్లను ఏర్పాటు చేసుకొని ముందస్తు ప్రచారాలు నిర్వహిస్తామన్నారు మండల విద్యాశాఖ అధికారులు ప్రకటనలు జారీ చేసిన కూడా వాటిని పూర్తిగా ఉల్లంఘిస్తూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు ఆ పాఠశాలను సీజ్ చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం తరపున కోరుతూ ఉన్నాము లేనిపక్షంలో



విద్యాశాఖ కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలోజిల్లాఅధ్యక్షులు మొండి నందకిషోర్, మోహిత్, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలి

## - రూరల్ సీఐ జనార్ధన్



**హిందూపురం (మనంన్యూస్) మార్చి 30:** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ కేవీ మహేష్ మార్గదర్శకత్వంలో హిందూపురం రూరల్ సర్కిల్ పరిధిలోని లేపాక్షి పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. రూరల్ సిఐ కె .జనార్ధన్, ఎస్సై నరేంద్ర తమ సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోని చోళసముద్రం టోల్ ప్లాజా రహదారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.ఈ తనిఖీల సందర్భంగా ముఖ్యంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపిస్తున్న వారికి జరిమానాలు విధించకుండా హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వారికి అవగాహన కల్పించారు.
అంతేకాకుండా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించేలా ప్రోత్సహించేందుకు భాగంగా కొంతమంది వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.ప్రజలందరూ తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సిఐ కోరారు.

# యువశక్తికి దిశా నిర్దేశం



**– టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో లోకేష్ యువదళం పోస్టర్ ఆవిష్కరణ**

**–లోకేష్ యువ దళం అధ్యక్షులు పచ్చా అశోక్..**

**గోరంట్ల మార్చి 30 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మడకశిర నియోజక వర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో లోకేష్ యువ దళం అధ్యక్షులు పచ్చా అశోక్ (గోరంట్ల ) టిడిపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న, వృషభదేవుడు, ధనుంజయ, చాంద్ భాష, నరేంద్ర, శ్రీధర్ తదితర నాయకులు లోకేష్ యువదళం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యువతకు దిశానిర్దేశం చేసే మహత్తర లక్ష్యంతో ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువశక్తి దేశ భవిష్యత్తని, ఆ యువశక్తిని సమాజ అభివృద్ధి మరియు రాష్ట్ర పురోగతికి దారితీసే సంకల్పంతో లోకేష్ యువదళం ముందుకు సాగుతోందని తెలిపారు. నారా లోకేష్ స్ఫూర్తితో యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వేదికగా ఈ యువదళం నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు పచ్చ అశోక్ మాట్లాడుతూ, “ప్రతి యువకుడు సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు రావాలని,లోకేష్ యువదళం ద్వారా యువతకు మరింత అవకాశాలు కల్పించబడతాయని పచ్చ అశోక్ తెలిపారు.

# సొంత నిధులతో బోరుబావి మరమ్మతు

**– గ్రామంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం..**

**–టిడిపి నాయకులు నీరుగంటి నరసింహులు..**



**గోరంట్ల మార్చి 30 మనం న్యూస్:** గోరంట్ల మండలం కొండాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రాగి మేకలపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య తలెత్తింది. కొన్ని రోజుల క్రితం గ్రామంలోని బోరుబావికి సంబంధించిన విద్యుత్ వైరు దొంగలు అపహరించడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న రెడ్డిచెరువు కట్టకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నీరుగంటి నరసింహులు స్పందించారు. తన సొంత నిధులతో బోరుబావి మోటారుకు కొత్త విద్యుత్ వైరు అమర్చి మరమ్మతులు చేయించారు. ఈ చర్యతో గ్రామంలో తిరిగి త్రాగునీటి సరఫరా పునరుద్ధరించబడింది. సమస్యను వెంటనే పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు నీరుగంటి నరసింహులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనాయక్, వెంకటరమణ నాయక్, ఆనందప్ప, రాజు. తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలి



**హిందూపురం (మనం న్యూస్) మార్చి 30:** భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ లు రమణారెడ్డికి, చంద్రశేఖర్ కు యూటియుసి సభ్యులు సోమవారం వినతి పత్రం అందించారు.భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులకు 1మార్చి 2026 న జీవో నెంబర్ 6 లేబర్ కమిషనర్ కార్యాలయం నుండి నాలుగు సంక్షేమ పథకాలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేయడం జరిగింది. అయితే భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులు ప్రమాదపు పనులు చేసే పనులు ఎక్కువగా ఉన్నాయి. 2009 ప్రథమంగా సంక్షేమ బోర్డుస్కీం ప్రారంభంలో అనేక సంక్షేమపథకాలు అమలు జరిగాయి.అందువలన ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే వాటికి సంబంధించిన జిఓ 6 లో పథకాలు చాలా వరకు లేవు.2009 లో ఏ పథకాలుఉన్నాయో వాటన్నింటిని అమలు చేయాలని కోరుతున్నాం. గత ఐదు సంవత్సరాల క్రితం నుండి పెండింగ్ లో ఉన్న దాదాపు 41 వేల క్లెయిమ్స్ ను పూర్తిగా అమలు చేయాలని, పథకాలకు వయోపరిమితిని పెట్టారు. వయసు నిమిత్తం లేకుండా లేబర్ కార్డు ఉంటే చాలు అమలు చేయాలి.కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ అమలు చేయాలి. ధరలు కనుగుణంగా పరిహార చెల్లింపు పెంచాలి. లేబర్ కార్డు తీసుకొని సమయంలో అప్డేట్ పేరు మీదగా చాలామందికి ఆధార లింకు కాకుండా కార్డు అనర్హులుగా చూపిస్తున్నది. ఇది లేబర్ కమిషనర్ కార్యాలయం సెంట్రల్ ఆఫీసులో సాఫ్ట్వేర్ మార్చడం అప్డేట్ సమస్య పరిష్కారం అవుతుంది. కార్యక్రమంలో యూటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ శ్రీనివాసులు, భవన నిర్మాణ రంగం కార్మికులు పవన్, బాలరాజు, హనుమంతు, మూర్తి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాంగం వివిధ ప్రజా సంక్షేమ, పరిపాలనా అంశాలపై వీడియో కాన్ఫరెన్స్

## – జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పుట్టపర్తి మార్చి 30 మనం న్యూస్:** రిజిస్ట్రేషన్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ఐ వి ఆర్ ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, పొలం హద్దులు చూపించుటమరియు రికార్డ్ ఆఫ్ రైట్స్ ( ఎఫ్ లైన్ మరియు ఆర్ఓఆర్)భూమి కొలతలు ఎఫ్ లైన్, హక్కుల పత్రాల (ఆర్ ఓ ఆర్ )మంజూరులో జాప్యం లేకుండా చర్యలు.
జిల్లాలో జరుగుతున్న సమగ్ర భూ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, భూ యజమానుల సమస్యలను పరిష్కరిస్తున్నాము.'మీకోసం' పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి వచ్చే అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అన్ని విభాగాల అధికారులకు సూచించడమైనది.ప్రభుత్వ సేవలు అందించడంలో



సేవా హక్కు చట్టం ప్రకారం గడువు దాటిన దరఖాస్తులపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తున్నాము. పెండింగ్‌లో ఉన్న ప్రతి ఫైల్‌ను త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాము.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల తనిఖీ మరియు ఇతర ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహిస్తున్నాము. క్షేత్రస్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రాబోయే జనగణన ప్రక్రియకు సంబంధించి ప్రాథమిక కసరత్తు ప్రారంభమైంది. జిల్లాలో ఎన్యుమరేటర్ల నియామకం, శిక్షణ మరియు మ్యాపింగ్ పనులను పర్యవేక్షిస్తున్నాము.ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మరియు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎమ్. మౌర్య భరద్వాజ్ ,డిఆర్ఓ విజయసారధి, ఏడీ రిసర్వే విజయశాంతి, అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ పరిధిలోని హైవేలలో ఉపరితల వంతెనలు నిర్మించండి

**హిందూపురం (మనం న్యూస్) మార్చి 30:** ఢిల్లీలో నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ని కలసి హిందూపురం పార్లమెంట్ పరిధిలోని పరిగి దగ్గర చిన్నపల్లి మీదుగా వెళ్ళు హైవే మీద,కొడికొండ, పాలసముద్రం, సోమందే పల్లి, పెనుకొండ, ముక్తాపురం, మరూరు, రాప్తాడు, తపోవనం ప్రాంతాలలో హైవే మీద అధికముగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతాలలో బ్రిడ్జి నిర్మాణాలు తొందరగా చేపట్టాలని సోమవారం హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి , రాజ్యసభ సభ్యుడు బీదమస్తాన్ రావు కోరారు.






# బుకింగ్ చేసి రోజులు గడిచినా గ్యాస్ లేదు!

**– ప్రశ్నిస్తే బెదిరింపులే!**

**– “గ్యాస్ అడిగితే బెదిరింపులు...**

**– రాజకీయ అండ ఉందంటూ రెచ్చిపోతున్న యాజమాన్యం”**

**గుత్తి, మార్చి 30 (మనంన్యూస్):** పట్టణంలోని ఆర్ఎస్ ప్రాంతంలో ఉన్న శ్రీ సత్యదేవ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం తీరు ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేసిన వినియోగదారులు 10 నుంచి 15 రోజులుగా ఎదురు చూస్తున్నప్పటికీ సరుకు అందకపోవడం గమనార్హం. ఈ విషయంపై ప్రశ్నించిన వినియోగదారులకు సరైన సమాధానం ఇవ్వాల్సింది పోయి, బెదిరింపులకు దిగుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల ప్రకారం, సమస్యను రెవెన్యూ అధికారులతో పాటు భారత్ గ్యాస్ సేల్స్ అధికారికి ఫిర్యాదు చేసినా ఎలాంటి మార్పు కనిపించలేదని వాపోతున్నారు. పైగా “నాకు రాజకీయ అండ ఉంది... ఎవరూ ఏమీ చేయలేరు” అంటూ యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తోందని వినియోగదారులు మండిపడుతున్నారు. ప్రజలకు సకాలంలో గ్యాస్ సరఫరా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతను విస్మరించి, దానిని పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్ ద్వారా లాభాలు పొందడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ అడిగిన వారికి సేవ చేయాల్సింది పోయి భయభ్రాంతులకు గురిచేయడం ఏజెన్సీ ధర్మం కాదని స్పష్టం చేస్తున్నారు. తఈ వ్యవహారం కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సమాన వేతనం, పర్మినెంట్ ఉద్యోగాల కోసం కార్మికుల నిరసన



**గుత్తి మర్చి 30 ( మనం న్యూస్ ):** గుత్తి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట సోమవారం మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికుల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికల సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ, ఇంజనీరింగ్ కార్మికుల అధ్యక్షులు రాజా,ఉపాధ్యక్షులు మురళి మాట్లాడుతూ సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, చనిపోయిన మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని, మహిళల పని ప్రదేశాలలో మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో గుత్తి మున్సిపాలిటీ పారిసిద్ధమ అధ్యక్షుడు సూర్యనారాయణ కార్యదర్శి రామాంజనేయులు ఉపాధ్యక్షుడు మహేష్ సహాయ కార్యదర్శి సుంకన్న కోశాధికారి బాల రంగన్న ఈశ్వరయ్య లక్ష్మీదేవి నల్లమ్మ కర్రెమ్మ ఆంజనేయులు నాగేంద్ర శ్రీనివాసులు, ఇంజనీరింగ్ సెక్షన్ విభాగ అధ్యక్షుడు రాజా, కార్యదర్శి రవిశంకర్,ఉపాధ్యక్షుడు మురళి, నరసింహులు,నక్కా శేఖర్ , కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్సీ శ్మశాన వాటికకు నీటి సౌకర్యం కల్పించండి



**హిందూపురం (మనం న్యూస్) మార్చి 30:** స్థానిక పట్టణం స్మార్ట్ బజార్ బాలాజీ టాకీస్ పక్కన ఉన్న అంబేద్కర్ నగర్ ఎస్సీ స్మశాన వాటికకు నీటి సౌకర్యం కల్పించాలని అంబేద్కర్ నగర్ 27 వార్డ్ ఎక్స్ కౌన్సిలర్ నాగేంద్రమ్మ కోరుకున్నారు. బోరు చెడిపోయి కొన్ని నెలలవుతోంది. దహన సంస్కారాలకు ట్యాంకర్ తో నీరు తోలించి డ్రమ్ములు పెట్టి ప్రజలు కాళ్లు చేతులు కడుక్కుంటున్నారు. దయచేసి త్వరగా బోరును రిపేర్ చేయించి ఎస్సీ స్మశాన వాటిక దహన సంస్కారాలకు అనుకూలం చేయాలని అలాగే ఓవర్ హెడ్ టాంకర్ కట్టించి వాటర్ కనెక్షన్ ఇప్పించాలని ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ను, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కోరుచున్నారు.

## నిత్య అన్నదాన పథకానికి రూ.5 లక్షల విరాళం



**కదిరి రూరల్ మార్చి 30 మనం న్యూస్ :** పట్టణంలో వెలిసిన శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ దేవస్థానము అధ్వరంలో నిర్వహించే శ్రీస్వామి వారి నిత్య అన్నదాన పథకానికి కర్నాటక రాష్ట్రం, మైసూరు వాస్తవ్యులు అయిన యం.సోమశేఖర్ కుటుంబ సభ్యులు నేడు 29.03.2026 వతేది ఆదివారము స్వామి వారి దర్శనార్థము విచ్చేసి శ్రీవారి నిత్య అన్నదాన పథకమునకు రూ.5 లక్షలు విరాళము సమర్పించియున్నారు. దాతను ఆలయ కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి అభినందిస్తూ దాతలకు శ్రీస్వామి అమ్మవార్ల ఆలయములలో ప్రత్యేక పూజలు చేయించి శ్రీస్వామి వారి చిత్ర పటము, శేషవస్త్రము, ప్రసాదము ఇవ్వడమైనది.

## ప్రజల సంక్షేమమే టిడిపి ధ్యేయం....



**కదిరి రూరల్ మార్చి 30 మనం న్యూస్:** ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నాయకులు తెలిపారు సోమవారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని నిజాంవలి కాలనీ 13వ వార్డు మున్సిపాలిటీకి చెందిన బోర్ మోటార్ చెడిపోవడంతో, స్థానిక ప్రజలకు ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ టౌన్ ప్రెసిడెంట్ డైమండ్ ఇర్ఫాన్ ద్వారా ఎమ్మెల్యేకి తెలియజేయడంతో బోరు మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించి వెంటనే మరమ్మతులు చేపట్టడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు అ వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు నిజాంవలి కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆ కాలనీ కౌన్సిలర్లు వాటి ఇన్చార్జిలు 13వ వార్డు కౌన్సిలర్ నౌషాద్ మాజీ కౌన్సిలర్ అయ్యూబ్ ఖాన్ 13వ వార్డు ఇంచార్జ్ ఖలీల్ హరి,రమణమ్మ 15వ వార్డు ఇంచార్జ్ హైదర్, టిడిపి నాయకులు అందరూ కలిసి చెడిపోయిన మోటార్‌ను పైకి తీసి మరమ్మతులు చేయించేందుకు కృషి చేస్తున్నారు.

## ఉత్తమ సేవా మార్గదర్శి అవార్డు పొందిన ఫ్రెండ్స్ ట్రస్ట్



**కదిరి రూరల్ మార్చి 30 మనం న్యూస్ :** కదిరి నియోజవర్గంలో ప్రజలకు అనేక సేవలు అందించిన ఫ్రెండ్స్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి కదిరి ఆర్డీవో వివిఎస్ శర్మ ఆర్ ట్రస్ట్ చైర్మన్ మన్సరుకు ఘనంగా సన్మానించారు సోమవారంకదిరి ప్రభుత్వ బాలిక పాఠశాల నందు జరిగిన పి4 వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వం నుండి ఫ్రెండ్స్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు మార్గదర్శిగా ఫ్రెండ్స్ ట్రస్ట్ చైర్ పర్సన్ మన్సూర్ కి కదిరి ఆర్డీవో వివిఎస్ శర్మ మరియు అధికారులతో శాలువతో సన్మానం చేసి ప్రశంస పత్రం మరియు షీల్డ్ కప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో వివిస్ శర్మ, కదిరి మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ అన్ని మండలాల ఎంపీడీవోలు పోలప్ప రామకృష్ణ ఎంఈఓ చిన్ని కృష్ణ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్ మార్చి 30 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్ట గ్రామానికి చెందిన గొల్ల హరికృష్ణ కళాశాల హాస్టల్ నందు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో విద్యార్థి కుటుంబానికి కళాశాల యాజమాన్యం 3.50 లక్షల రూపాయలను సోమవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతులు మీదుగా స్థానిక నాయకుల సమక్షంలో తల్లిదండ్రులకు అందజేశారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**గోరంట్ల మార్చి 30 మనం న్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం పరిధిలో సోమవారం సాయంత్రం పోలీసులు పేకాట స్థావరంపై మెరుపు దాడి నిర్వహించారు. పాలసముద్రం ఊరి బయట బహిరంగ ప్రదేశంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం పోలీసులకు అందింది. దీంతో పోలీసులు వెంటనే స్పందించి, ఘటనాస్థలానికి చేరుకుని దాడి చేశారు. ఈ దాడిలో 8 మందిని అదుపులోకి తీసుకొని,నిందితుల వద్ద నుండి 21,050 రూపాయల నగదును,పేకాట ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# కెనరా బ్యాంకులో ఉద్యోగుల రౌడీ రాజ్యం

-ఖాతాదారులును ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్న బ్యాంక్ ఉద్యోగి కృష్ణ

-బ్యాంక్ మేనేజర్ మాటను విస్మరించిన బ్యాంక్ సిబ్బంది

-దళారులను ప్రోత్సహిస్తున్న బ్యాంక్ సిబ్బంది



**కుందుర్పి, మార్చి 30 మనం న్యూస్ :** కుందుర్పిలో కెనరా బ్యాంక్ శాఖలో ఆ శాఖ ఉద్యోగులు ఖాతాదారుల పైన ఇష్టారాజ్యంగా మాటాడుతూ రౌడీయిజ్యం తలపించేలా వ్యవహరిస్తున్నారు ఖాతాదారులు మండిపడుతున్నారు. సోమవారం స్థానిక కెనరా బ్యాంక్ లో ఖాతాదారులతో బ్యాంకు సిబ్బంది కృష్ణ వాగ్వాదంకు దిగిన ఘటన చోటు చేసుకుంది. ఈసందర్భంగా ఖాతాదారులు మాట్లాడుతూ. మండల కేంద్రం కుందుర్పి కెనరా బ్యాంక్ అవతరించి కొన్ని దశాబ్దాలు అవుతుందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అత్యధిక ఖాతాదారులున్న కుందుర్పి కెనరా బ్యాంక్ జిల్లాలోనే ఒకటి, రెండోస్థానం నిలిచినధి అన్నారు. ఆనాటి నుంచి ఈరోజు వరకు కెనరా బ్యాంకుకు వెళ్లే కస్టమర్లను బ్యాంక్ సిబ్బంది ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాపుతున్నారని ఎక కరువు పెట్టారు. ఖాతాదారులను దేవుళ్ళు బావించాల్సింది పోయి ఇష్టారాజ్యంగా మాట్లాడడం ఏమిటిని ప్రశ్నించారు. ఖాతాదారులను ఎలా పడితే అలా తిడుతున్నారుని మదన పడుతున్నారు. బ్యాంక్ మొత్తం నా గుప్పెట్లో ఉందని కెనరా బ్యాంక్ ఉద్యోగి కృష్ణ విర్రవీగుతున్నారు ఖాతాదారులు ఆగ్రహించి నారు. ఖాతాదారులతో నువ్వేమైనా నాకు జీతాలు ఇస్తున్నారా అని ఖాతాదారుల పనులు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారుని ఆవేదన వ్యక్తం చేశారు. కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న కృష్ణ అనే ఉద్యోగి ఖాతాదారులతో మర్యాద లేకుండా ఎలా పడితే అలా మాట్లాడడం తగదన్నారు.ఆయన ఏకవచనంతో మాట్లాడు తున్నారు. నీకు ఇష్టం వచ్చింది చేసుకోపో నన్ను ఎవరు ఏం చేయలేర అని నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. నువ్వు బ్యాంక్ మేనేజర్ చెప్పుకో రీజినల్ మేనేజర్కైనా ఆయన చెప్పుకో అని అన్నారు. కెనరా బ్యాంక్ మేనేజర్ ఖాతాదారులకు పనులు చేసి పెట్టు అన్న మేనేజర్ మాటను సైతం విమ్మరించి ఖాతాదారులను ఇబ్బందికి గురి చేస్తున్నారు. ఆ బ్యాంక్ ఉద్యోగి తేజ రోజా కూడా అలానే వ్యవహరించడం పట్ల ఆందోళన చెందుతున్నారు. మీరు మాకు ఏమీ శ్యాలరీ ఇవ్వడం లేదు మీ పనులు ఎందుకు చేస్తాం



అంటున్నారు. మా పనులు కొంచెం చేసి పెట్టండి అయ్యా అని ఖాతాదారులు వేడుకున్నా కూడా వాళ్ళు మనసు కరగట్లేదున్నారు. నీకు ఇష్టం వచ్చింది చేసుకోపో అని ఇంకో ఉద్యోగి అన్నారు. ఇలా కస్టమర్లను ఇష్టారాజ్యంగా తిట్టడం బాధాకరమని అన్నారు.. బ్యాంకులో మాత్రం లక్షల్లో డిపాజిట్లు చేయించుకుంటున్నారు. ఎక్కడరా చేయడానికి కేవలం 20 రూపాయలు ఇస్తున్నారు. ఖాతాదారులుకు క్యాష్ లేదని సమాదానం ఇవ్వడం తగదన్నారు. ఖాతాదారుల పనులు బ్యాంకులో జరగాలంటే క్షణంలో పనులు జరుగుతాయన్నారు. బ్యాంక్ ఉద్యోగులతో కొంతమంది దళారులను కుమ్మక్కు అయి కమిషన్ కోసం కక్కర్తిపడి పనిచేస్తున్నారు. బ్యాంకుతో ఏ సంబంధం లేని వ్యక్తులు బ్యాంక్ లోపలికి వెళ్లి వాళ్లు పనులు చేసుకొని వస్తున్నారు. కమిషన్ ఇచ్చే వాళ్లకు వాళ్లు పనులు కూడా వీళ్లే చేస్తున్నారు. ఎందుకంటే కమిషన్ వస్తుందని ఆశతో కనుక. మహిళా సంఘాలు కొంత లోను తీసుకొని ఆ మొత్తాన్ని లోన్ ఖాతా నెంబర్ కు కట్టడానికి వెళితే. లోన్ నెంబర్ను కొట్టివేసి లోన్ సేవింగ్ అకౌంట్ కు అమౌంట్ జమ చేస్తున్నారు. ఇలా జరగడం వల్ల నెలవారి కంతు కట్టడానికి మహిళా సంఘాలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సేవింగ్ అకౌంట్ లోని డబ్బును వాళ్లకి ఇష్టం వచ్చినప్పుడు లోన్ అకౌంట్ కు బదిలీ చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల సకాలంలో లోను కట్టలేదని, ఆ సంఘానికి చార్జెస్ కింద ఎక్కువ డబ్బు కట్ అవుతుందిన్నారు. ఈ విషయాన్ని చాలా సార్లు బ్యాంక్ ఉద్యోగులతో చెప్పినా ఏమాత్రం స్పందన లేదున్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ నగరాలలో కూడా బ్యాంకు పనులు రెండు మూడు గంటల వ్యవధిలో పూర్తిచేసి కస్టమర్లను మర్యాదపూర్వకంగా మాట్లాడించి సహకరిస్తారు. కానీ కుందుర్పి కెనరా బ్యాంక్ లో ఈరోజు బ్యాంకు వెళితే దాదాపు ఒక నెలపాటు కస్టమర్లను తిప్పుతూనే ఉంటారున్నారు. ఖాతాదారులను టార్గెట్ చేసుకొని వచ్చిన వారిని సూటి పోటీ మాటలతో మాట్లాడి మహిళలను కూడా అసభ్య పదజాలంతో దూషించడం ఏమిటిని స్థానికులు వాపోయారు. కెనరా బ్యాంక్ సిబ్బంది కృష్ణ తేజ పరోక్షంగా ఖాతాదారులను సూటుపోటు మాటలతో ఇబ్బంది పెడుతున్నారు. అలాంటి ఖాతాదారులను ప్రత్యేకంగా గుర్తుంచుకొని వాళ్లు పనులు జరగకుండా కాలయాపన చేస్తున్నారు. ఖాతాదారులు గట్టిగా మాట్లాడితే పోలీస్ అధికారులుకు కంప్లైంట్ ఇస్తామని బెదిరిస్తున్నారు.

## సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం టౌన్ మార్చి 30 మనం న్యూస్:** కుటుంబ సభ్యులతో కలసి చెక్కులు అందుకున్న బాధితులు పేద ప్రజలకు ఎల్లప్పుడు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది.. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రతి నెలలో రెండు, మూడు సార్లు ముఖ్యమంత్రి సహాయనిది అందిస్తున్నాం.. గత ఐదేళ్లలో ఒక్కరికి కూడ సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన దాఖాలు లేవు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద చాలా గొప్ప మనసున్న మనిషని ఎక్కడా కూడా పేద ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లి ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో మేము ఇక్కడ నుంచి పంపే ప్రతి ఒక్క అప్లికేషన్ కూడా వెనక్కి పంపకుండా ముఖ్యమంత్రి సహాయనిది అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కి దక్కుతుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.అంతే కాకుండా లెటర్ అఫ్ క్రెడిట్ ద్వారా నేరుగా పూర్తి ఖర్చు ప్రభుత్వం భరించేలా ముందస్తుగా ఇస్తూ ప్రజలను ఆదుకుంటోందని అన్నారు..అందులో భాగంగానే ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , మండల పార్టీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా 38 మంది బాధితులకు దాదాపు 23.55 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు..ఈసందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ కొంతమంది తప్పుడు ఫొటోలు, వాడుకుని అసత్య ప్రచారలను



సోషియల్ మీడియాలో ప్రచారం చేసుకుంటూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని అలాంటి వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అభివృద్ధికి అడ్డుపడాలని చూసే వారిని కూడా ఇక మీదట ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై కఠినంగా వ్యవహారిస్తామని అన్నారు. ప్రజాసమస్యలను వదిలేసి లేని వాటిపై ప్రచారలు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని, గత ఐదేళ్లు వైసీపీ పాలనలో సమస్యలను గాలికి వదిలేయడం వలనే నేడు గ్రామాల్లో తాగునీటి కొరత ఏర్పడిందని, ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎక్కడ సమస్య ఉందని మా దృష్టికి వచ్చిన పరిష్కరించి తాగునీటిని అందిస్తున్నామని, బీటీపీ కాలువ ఎనిమిదేళ్ల క్రితం ధరలకు పనులు చేస్తుండటం వలన కాలువ పూర్తయ్యే సమయానికి 80 నుంచి 100 కోట్ల వరకు నష్టం వస్తుందని అయినప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాలువలు పూర్తి చేసి కృష్ణా జలాలు తీసుకువచ్చి రైతులు బంగారు పంటలు పండించేలా సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. ప్రజలందరూ నన్ను ప్రోత్సహిస్తే వీలైనంత త్వరగా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి చూపిస్తానని అన్నారు.

